ఘనంగా బాలల దినోత్సవం..

జాతీయ బాలల దినోత్సవాన్ని గురువారం కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి.. బహుమతులు అందజేశారు. పలు స్కూళ్లలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

● మూసాపేట, నవంబర్ 14 : అల్లాపూర్ డివిజన్, పర్వత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహబేగంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో కలసి కేక్ కట్‌చేసి పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని... చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు వారి లక్ష్యాన్ని చేరుకునే విధంగా దిశ నిర్దేశం చేయాలని, అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహిస్తూ వారిలోని సృజనాత్మక శక్తిని పెంచాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలతో కూడిన బ్యాగ్ కిట్లను అందజేశారు.డివిజన్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, షరీఫ్‌బాబా, రాజు, బ్రహ్మ, రాముయాదవ్, బొల్లు శ్రీనివాసరావు, సంజీ పరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మధు, శ్యామ్ సుందర్ రెడ్డి, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

● మూసాపేటలోని పంచశీల ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగామారి విద్యాబోధన చేశారు. పాఠశాల కారస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● కేపీహెచ్‌బీ కాలనీ: కూకట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవంలో మండల విద్యాధికారి హరికిషన్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు పాల్గొన్నారు. అంగన్‌వాడీ స్కూల్ విద్యార్థులకు స్వీట్స్‌తో పాటు స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు చైతన్యయాదవ్, సంతోశ్‌యాదవ్, మహేశ్, అనిల్‌యాదవ్, లోకేశ్‌రెడ్డి, అఖిల్ యాదవ్, భీమ్‌శంకర్, ఫణి, విశ్వనాథ్‌రెడ్డి, లక్కి, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

● కైత్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో మాజీ కార్పొరేటర్ బాబురావు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● బాలానగర్ : ఫతేనగర్ డివిజన్, ఎన్ఎస్ కేకే హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ బాబు ఉన్నునీ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● దుండిగల్ : సూరారంలోని నార్త్‌సిటీ హై స్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవంలో కరెస్పాండెంట్ కోలా వెంకటేశ్ ముదిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● మియాపూర్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సింహులు, సంస్థ ప్రతినిధి శ్రీరామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే.. ఆల్విన్ కాలనీ డివిజన్ ఫేజ్-1లోని మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డివిజన్ యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బిస్కెట్లు, స్టేషనరీని అందించారు. సమ్మారెడ్డి , ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

● కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, వెంకటేశ్వరనగర్ సత్ జ్ఞాన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వంచారు. విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించిన అనంతరం గెలుపొందిన వారికి బహుమతులను కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశ్, కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, టాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాటు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవం సందర్భంగా పర్వత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబిహబేగం

సూరారంలోని నార్త్‌సిటీ హై స్కూల్‌లో ..

కష్టకాలంలో ప్రభుత్వ సాయం : ఎమ్మెల్యే మాధవరం

కష్టకాలంలో ఉన్న పేదలను సీఎం రిలీఫ్ ఫండ్‌తో ప్రభుత్వం ఆదుకుంటుందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.10.03లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14

పీజేఆర్ స్టేడియంలో ఉచిత వైద్య శిబిరం

కొండాపూర్, నవంబర్ 14 : ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటిజన్ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మారుతున్న జీవన శైలితో ఉరుకులు, పరుగులతో అనేక రుగ్మతల భారిన పడుతున్నారని రామస్వామియాదవ్ అన్నారు. పౌష్టిక ఆహారం, నిత్య వ్యాయమాలతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణతో మీదికుంట చెరువుకు బ్రిడ్జి

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫౌంటెన్ హెడ్ గ్లోబల్ స్కూల్ వ్యవస్థాపకురాలు, చైర్ పర్సన్ మేఘనా ముసునూరి, డైరెక్టర్ శ్రీధర్ వున్నం ఆధ్వర్యంలో ఫౌంటెన్ హెడ్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు మీదికుంట చెరువులో నూతన వాకింగ్ బ్రిడ్జిని కానుకగా అందించారు. ఈ ప్రాజెక్టు కోసం విద్యార్థులు 2024 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరాళాల సేకరణలో భాగంగా ఫండ్స్‌ను సేకరించారు. విద్యార్థులు సేవ్ వాటర్ అండ్ నేచర్ ఎన్‌జీఓ అందించిన సహకారంతో వాకింగ్ బ్రిడ్జిని నిర్మించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు. – మాదాపూర్

విద్యార్థులకు బహుమతులను అందజేసిన సత్ జ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం, కుత్బుల్లాపూర్ డీసీ నరసింహ, తదితరులు

కూకట్‌పల్లిలోని పాఠశాలలో చిన్నారులకు స్కూల్‌బ్యాగ్, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేస్తున్న ఎంఈవో హరికిషన్, కార్పొరేటర్ సత్యనారాయణ

నేడు డయల్ యువర్ డీఎం

మియాపూర్ , నవంబర్ 14 : ఆర్‌టీసీ మియాపూర్ డిపో- 2 ఆధ్వర్యంలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం వెంకటేశం గురువారం తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు.. డిపో పరిధిలోని మియాపూర్, బాచుపల్లి, మల్లంపేట్ సహా పరిసర ప్రాంత ప్రయాణికులు బస్సు సేవలపై ఫిర్యాదులు , సూచనలు సలహాలను తెలిపేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డీఎం వెంకటేశం కోరారు. ఇందు కోసం ఫోన్: 9959226420లో సంప్రదించాలని సూచించారు.

కూకట్‌పల్లి డిపోలో..

బాలానగర్, నవంబర్ 14 : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రయాణికులకు శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి డిపో మేనేజర్ హరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు సమస్యలను ఫోన్: 9959226151లో తెలియజేయాల ని, అదే విధంగా సలహాలు, సూచన లు కూడా పోన్‌చేసి తెలుపాలని కోరారు.

హెచ్‌సీయూ, ఘెంట్ వర్సిటీల మధ్య కుదిరిన ఎంఓయూ

కొండాపూర్, నవంబర్ 14 : గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, బెల్జీయంలోని ఘెంట్ యూనివర్సిటీల మధ్య ఎంఓయూ కుదిరింది. నిల్గిరీ ఆర్కెలాజికల్ ప్రాజెక్ట్‌పై పరిశోధనలు కొనసాగించేందుకు ఇరు వర్సిటీల మధ్య ఒప్పందం కుదిరినట్లు సెంట్రల్ యూనివర్సిటీ యాజమాన్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భాషా, సంస్కృతి, తదితర అంశాలపై పరిశోధనలు కొనసాగించనున్నట్లు తెలిపింది. వర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ రమేశ్, ఘెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డెనీలియా డె సిమోన్‌లు వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు సమక్షంలో ఎంఓయూలను పరస్పరం మార్చుకున్నారు.

పకడ్బందీగా సమగ్ర సర్వే : డీసీ

సమావేశంలో మాట్లాడుతున్న డీసీ మోహన్‌రెడ్డి

మియాపూర్ , నవంబర్ 14 : ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్కిల్ వ్యాప్తంగా సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా నమూనాలో ప్రతి కాలమ్‌ను పూర్తి స్థాయిలో నింపడంతోపాటు యజమాని సంతకం తప్పకతీసుకోవాలని స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లతో గురువారం సర్కిల్ కార్యాలయ ఆవరణలోని కల్యాణ మండపంలో డీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ మాట్లాడుతూ.. వారం రోజులుగా పూర్తి చేసిన సర్వే దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్ ప్రక్రియకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం వార్డుల వారీగా పూర్తి చేసిన వాటిని తీసుకునేందుకు ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వివరాల సేకరణ, నమోదు ప్రక్రియను సూపర్ వైజర్లు పర్యవేక్షించాలని, పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ సమావేశంలో సర్కిల్ నోడల్ అధికారి వెంకట్‌రెడ్డి , సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థిని

మధ్యప్రదేశ్ రాష్ట్రం, విడిశ పట్టణంలో ఈ నెల 7 నుంచి 12 వరకు జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో అండర్- 14 కేటగిరిలో హైదర్‌నగర్ డివిజన్, సంఘమిత్ర పాఠశాలకు చెందిన నాగసాయి ఆరుషి ప్రతిభను కనబరిచి సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా గురువారం విద్యార్థినితో పాటు పాఠశాల పీఈటీ నేతాజినీ సిబ్బంది, యాజమాన్యం అభినందించారు. – మియాపూర్ , నవంబర్ 14

టెన్నిస్ విభాగంలో రన్నరప్‌గా వెంకటనారాయణ మూర్తి, చంద్రశేఖర్‌ల జోడి

ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ మాస్టర్ టూర్ 400, గ్రీటా స్పోర్ట్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నిస్ పోటీల్లో 45 ప్లస్ డబుల్స్ విభాగంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన వెంకటనారాయణ మూర్తి, చంద్రశేఖర్‌ల జోడి రన్నరప్‌గా నిలిచింది. థాయ్‌లాండ్ దేశం పట్టయాలో ఈ నెల 9 నుంచి 14 వరకు నిర్వహించిన పోటీల్లో వెంకటనారాయణ మూర్తి, వి.చంద్రశేఖర్‌ల జోడి... రన్నరప్‌గా నిలిచి... ట్రోఫీతోపాటు బహుమతిని అందుకున్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ

దళిత జాతీయ సభలు విజయవంతం చేయండి

జగద్గిరిగుట్ట, నవంబర్ 14: దళితహక్కుల కోసం జనవరి 5నుంచి 7వరకు హైదరాబాద్‌లో జరిపే మహాసభలను విజవంతం చేయాలని నేతలు కోరారు. ఈమేరకు జగద్గిరిగుట్టలో గురువారం దళిత హక్కుల పోరాట సమితి నేతలు సమావేశమై పోస్టర్లు విడుదల చేశారు. దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులు, దళితులతోపాటు పలువర్గాలపై అణచివేత జరుగుతోందన్నారు. రాములు, ఏసురత్నం,ఆశప్ప, రవి,ముసలయ్య, యాదగిరి,రాజు,ఆరోగ్యం,శీను పాల్గొన్నారు.

గ్రామ కంఠం సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

దుండిగల్, నవంబర్ 14: గండిమైసమ్మ-దుండిగల్ మండలం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్, మల్లంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్, బహదూర్‌పల్లి, డీ.పోచంపల్లి, శంభీపూర్, నాగులూరు గ్రామాల్లోని గ్రామ ఖంఠం భూములకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలని బీజేపీ నేతలు కోరారు. ఈ మేరకు గురువారం మండల తాసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలుగ్రామాల్లో ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నా, బ్యాంకు రుణాలు పొందాలన్నా, క్రయవిక్రయాలు చేపట్టాలన్నా, తల్లిదండ్రులను కోల్పోయినవారు వారసుల పేరు మార్చుకోవాలనుకున్నా.. గ్రామకంఠం సర్టిఫికెట్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ మేళా ఏర్పాటు చేసి.. ఇంటి స్థలం సర్వేచేసి, వెంటనే గ్రామ కంఠం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో పర్యటన

మియాపూర్ , నవంబర్ 14 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేశ్‌నగర్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

వేంకటేశ్వరస్వామి పవిత్రోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లోని శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం ఉత్సవమూర్తులకు పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. కాగా... వేడుకల్లో కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు , తదితరులు పూజలు చేశారు.

గేమింగ్ సెక్టార్‌లో ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు కృషి

మంత్రి శ్రీధర్‌బాబు

మాదాపూర్, నవంబర్ 14: గేమింగ్ సెక్టార్‌లో ప్రతిభను, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఐజీడీసీ 2024 కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన తమిళనాడు ఐటీ శాఖ మంత్రి, డాక్టర్ పళనివేల్ త్యాగరాజన్, ఎంఐబీ ప్రత్యేక కార్యదర్శి నీర్జా శేఖర్, నిర్వాహకులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భారతదేశాన్ని గ్లోబల్ గేమింగ్ హబ్‌గా ముందుకు తీసుకు వెళ్ళడానికి ఐజీడీసీ సులభతరం చేస్తుందన్నారు. గేమింగ్ సెక్టార్‌లో ప్రతిభను, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. జీడీఏఐ బోర్డు సభ్యులు, గేమింగ్ కంపెనీల సీఎక్స్‌లు, ఇతర విధాన నిర్ణేతలు భారతదేశ వీడియో గేమింగ్ పరిశ్రమ వృద్ధికి కీలకమైన కార్యక్రమాలపై ఆలోచనలతో కూడిన పాలసీలను వ్యక్తపరుస్తారని తెలిపారు. తెలంగాణ, తమిళనాడులో ప్రాంతీయ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హబ్‌లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గేమ్ డెవలపర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రూపొందించిన ఇంక్యుబేటర్ శ్వేతపత్రాన్ని తమిళనాడు ఐటీ మంత్రి పళనివేల్ త్యాగరాజన్, ఎంఐబీ ప్రత్యేక కార్యదర్శి నీర్జా శేఖర్‌లు కలిసి విడుదల చేశారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

చిత్తారమ్మబస్తీ 'డబుల్' ఇండ్లకు 5 ఏళ్లు పూర్తి

కేక్ కట్‌చేసి సంబురాలు జరుపుకున్న లబ్ధిదారులు

చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న లబ్ధిదారులు

బాలానగర్, నవంబర్ 14 : బాలానగర్ డివిజన్, చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించి 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా లబ్ధిదారులు సంబురాలు జరుపుకున్నారు. గురువారం చిత్తారమ్మబస్తీ డబుల్ బెడ్ రూం ఇళ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 కిలోల కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు దర్శనం శాకయ్య మాట్లాడుతూ.. గతంలో కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడినట్లు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చిత్తారమ్మబస్తీ వాసులకు అండగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ప్రభుత్వంతో అం దించి తమకు ఎంతో మేలు చేశారని గుర్తు చేశారు. చిత్తారమ్మ బస్తీ వాసులందరూ ఎమ్మె ల్యేకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామ్యేల్, కృష్ణ, ఎం.కృష్ణ, అనురాధ, అరుణ, సరోజ, జ్యోతి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

దుండిగల్, నవంబర్ 14 : రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. గండిమైసమ్మ చౌరస్తా నుంచి మియాపూర్ వెళ్లేదారిలో రాజు (40) అనేవ్యక్తి గురువారం రాత్రి రోడ్డు దాటున్నాడు. అదే సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి. తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలో పడిఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడిని 108 సాయంతో సూరారంలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నెలరోజులుగా ఈప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. వీధిదీపాలు, సూచికలు లేకపోవడంతో ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

దుండిగల్, నవంబర్ 14: సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి అన్నారు. ఎన్ఎంసీ, 21వ డివిజన్ పరిధి, బాచుపల్లి శ్రీ సాయినగర్, రాజీవ్‌గృహకల్ప కల్వర్టు నుంచి దుర్గమ్మ ఆలయం వరకు సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ పనులతో పాటు రూ.99లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కమిషనర్ సాబేర్‌అలీతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్ కుమార్, డీఈలు నళిని, దాసయ్య, ఎన్విరామెంట్ ఇంజినీర్ సుకృత, బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌సీసీ పనుల పర్యవేక్షణ

నిజాంపేట్ కార్పొరేషన్‌లోని చెత్త డంపింగ్‌యార్డు వద్ద నిర్మిస్తున్న డీఆర్‌సీసీ (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రం నిర్మాణ పనులను గురువారం మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి, కమిషనర్ సాబేర్‌అలీ, ఇతర అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, అదే సమయంలో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతోపాటు, బీఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబ శివారెడ్డి, నాయకులు మల్లికార్జున్‌పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ సాబేర్‌అలీ

సీఎం సహాయ నిధితో ఉచితంగా వైద్యసేవలు

మియాపూర్ , నవంబర్ 14 : సీఎం సహాయ నిధితో పేదలు కార్పొరేట్ దవాఖానలో ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ పథకం నిరుపేద ప్రజలకు వరంలా ఉపయోగపడుతున్నదన్నారు. మాదాపూర్ డివిజన్, ఆదిత్య నగర్‌కు చెందిన లియాకత్ అలీకి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన రూ.60వేల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఆయన గురువారం తన నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

● గచ్చిబౌలి డివిజన్ పరిధిలో సమస్యల పరిష్కారంతోపాటు మౌలిక వసతుల కల్పన కు నిధులను కేటాయించాలని గచ్చిబౌలి కా ర్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం కాలనీ వాసులతో కలిసి ఆయన .. పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరాము లు , రాజునాయక్, శ్రీనివాస్, రఘురాంరెడ్డి, శ్రీను, మురళీ మోహన్, రమేశ్, నరేందర్, యేసుదాస్, కృష్ణ , పాల్గొన్నారు.

సర్వేలో కార్మికులు భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్, నవంబర్14 : తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కుల గణనలో కార్మికులంతా భాగస్వాములై సహకరించాలని కార్మిక విభాగం నాయకుడు నాగరాజు కోరారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామికవాడలో యూనియన్ అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న అన్నీ కంపెనీల జనరల్ సెక్రటరీలు, మేనేజ్‌మెంట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులంతా కుల గణనలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారెంటీలను పొందాలన్నారు